శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సరదాగా ఈత కోసం వెళ్లారు
## ఒకరు గల్లంతు.. ఇరువురు క్షేమం







**కోవూరు, మే 21ప్రభాతవార్త :** ఆదివారం సెలవు దినం కావడంతో సరదాగా పెన్నానదిలో ఈత కోసం వెళ్లిన ముగ్గురు స్నేహితుల్లో ఒకరు గల్లంతు కాగా ఇరువురు క్షేమంగా బయట పడిన సంఘటన కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పెన్నానది ప్రాంతంలో ఆదివారం చోటు చేసుకుంది. కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి సమాచారం మేరకు కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ దళితవాడ ప్రాంతానికి చెందిన మహేశ్వరరావు , నరసింహులు, మణి అనే ముగ్గురు ఆదివారం కావడంతో సరదాగా ఈత కోసం పెన్నానదికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లోతు ఎకునకవగా ఉండడంతో నరసింహులు , మణి ఏదో విధంగా ఈత కొట్టుకుని బయటకు వచ్చేశారు. మహేశ్వరరావు మాత్రం బయటకు రాలేక గల్లంతయ్యాడు. సమాచారం తెలుసుకున్న కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లను.. గల్లంతైన మహేశ్వరరావును వెతికేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన మహేశ్వరరావు ముత్తుకూరులోని జెన్‌కో లో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య, రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

**– ఈత కోసం వెళ్లవద్దు** ఈ వేసవిలో సెలవు దినాలు కావడం వలన ఈత రాని వారు చిన్నారులు సరదా కోసం పెన్నానదిలో ఈత కోసం వెళ్లవద్దని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కూడా ప్రత్యేకంగా బోర్డులు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఈ వేసవి సెలవులు అయ్యేంతవరకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## వడదెబ్బ బారినపడకుండా ప్రజలు అప్రమత్తంగా వుండాలి



**కావలి, మే 21 ప్రభాతవార్త** వడదెబ్బ బారినపడకుండా ప్రయాణికులు, ప్రజలు అప్రమత్తంగా వుండాలని కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఆదివారం వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడారు. బస్సు సిబ్బంది, ప్రయాణికులు దూర ప్రాంతాలకు ప్రయాణించే సమయంలో మంచినీటి సీసా వెంట తీసుకెళ్లాలన్నారు.వదులుగా వుండే పలుచటి దుస్తులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ వీధుల్లో అమ్మే రంగునీళ్లు, పానీయాలు సేవించవద్దన్నారు. సహజ పానీయాలైన మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు తీసుకోవాలన్నారు. ఎండలో రాకపోకలు సాగించాల్సి వస్తే గొడుగు లేదా టోపీ ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ యం.రమేష్‌బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, రెడ్‌క్రాస్ సభ్యులు ఎ.జె.మల్లేశ్వరరావు, కార్మిక నేత జి.విజయబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీడియో ద్వారా సంయుక్త సేవా సంస్థ నూతన కార్యక్రమానికి శ్రీకారం




**కావలి, మే 21 ప్రభాతవార్త** కావలి సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు టెలివిజన్‌లో వీడియో రూపంలో కార్యక్రమానికి నూతనంగా శ్రీకారం చుట్టారు. ఈ సంద ర్భంగా ఆది వారం సంయుక్త సేవా సంస్థ కార్యాలయానికి సంస్థ సభ్యులు,విశ్రాంత ప్రధానోపాధ్యా యులు అజిత్‌బాబు 43 ఇంచెల టివిని వితరణ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, దాత అజిత్‌బాబు, ఎన్.వి.ఎన్.ప్రసాదరావు, పి.వెంకట సాయితేజలు మాట్లాడారు. ఈ నూతన కార్యక్రమం ద్వారా వీడియో రూపంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావలి పట్టణంలోని శివరామసుబ్బయ్యనగర్ గిరిజన కాలనీలో మొదటి కార్యక్రమంగా సోమవారం సాయంత్రం బాల్య వివాహాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పాల్గొని అమూల్యమైన సందేశాలు అందజేసి గిరిజనులను చైతన్యవంతం చేయాలని కోరారు.

## జనసేనాని పవన్‌ను సత్కరించిన గనుకుల



**నెల్లూరు,మే21 ప్రభాతవార్త-విద్య** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ శనివారం రాత్రి హైదరాబాద్‌లో మ ర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గనుకుల పవన్‌కళ్యాణ్‌కు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. అ నంతరం జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అందరూ సమీష్టిగా జిల్లాలో పార్టీ బలోపే తానికి కృషిచేయ్యాలని అదినేత తమను ఆదేశించటం జరిగిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలలను ఎప్పటి కప్పుడు ఎండగడుతూ ప్రజలను చైనత్యవంతులనుచేస్తూ వారి సమస్యల సాధనకోసం పాటుప డాలన్నారన్నారు. భవిష్యత్ జనసేన దేనని ఎవ్వరూ అధైర్యపడాల్సిన అవస రం లేదని తెలిపారని గనుకుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## 28న నగరంలో రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ నిర్వహణ



**నెల్లూరు,మే21 ప్రభాతవార్త-విద్య** ఈనెల 28న తమ సంస్థ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్‌ను నిర్వహించనున్నామని దేవ్‌గోజుర్య కరాటే డో ఇంటర్నేషనల్ ఇండియా సంస్థ నిరా ్వహకులు ఎన్.వెంకటరమణ తెలిపారు. ఆదివారం నగరంలోని స్థానిక సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ టోర్నమెంట్‌లో తమ సంస్థలో ఉచితంగా శిక్షణ తీసుకున్న విద్యార్థులతోపాటూ రాష్ట్రంలోని అన్నీ మారు మూల ప్రాంతాలనుండి క్రీడాకారులు పాల్గొననున్నారన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ముఖ్యఅతిథులుగా పాల్గొనే సినీ హీరో హన్ని సుమన్ తల్వార్, మాజీ ఐజీ పుట్టపు రవి, ల చేతుల మీదుగా బహుమతులు అందించటం జరుగుతుందన్నారు. అ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని తమ టోర్నమెంట్‌ను విజయవతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలోసీనియర్ కరాటే మాస్టర్ టి.వసంత్‌కుమార్, టి.ప్రదీప్‌కుమార్, సిహెచ్.శార్వాణి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్‌గా సుధీర్‌నాయుడు ఎన్నిక



**నెల్లూరు మే 21, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నెల్లూరు జిల్లా శాఖ వైస్ చైర్మన్‌గా దామిశెట్టి.సుధీర్ నాయుడుని మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా జరిగిందని ఆ కార్యాలయం నుండి ఆదివారం వెలువడిన ఒ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను చైర్మన్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు సుధీర్‌నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు





**నెల్లూరు మే 21, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని రామ్మూర్తినగరలో ఉన్న మహేశ్వరి పర మేశ్వరి కళ్యాణ మండపంలో నందమూరి.తారకరామారావు శతజయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి ధులుగా మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, మాజీమంత్రి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి.చంద్ర మోహన్‌రెడ్డి, ఏన్ఎండి.ఫరూక్, మాజీమంత్రి ఆలపాటి.రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు. మొదటగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. తదుపరి కళాకారుడు హరిబాబు ఆధ్వర్యంలో మా తెలుగుతల్లికి పాటతో కార్యక్రమంతో శతజయంతి వేడుకలు ప్రారంభ మైయ్యాయి. అనంతరం నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ప్రారంభ ప్రసంగం చేశారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి సభా అధ్యక్షత వహించారు. తదుపరి దివంగత రామారావు జీవిత విశేషాలను స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మాట్లాడుతూ మహానుబావుడి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం ఇన్నేళ్ళు పదిలంగా ఉందంటే అది స్వర్గీయ రామారావేనన్నారు. మదరాసీలు అని పిలువబడే మనకి తెలుగువారిగా గుర్తింపు తెచ్చిన గొప్పవ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదలకు అండగా నిలిచారన్నారు. అనంతరం ప్రతిభాభారతి, ఎన్ఎండి.ఫరూక్, ఆలపాటి.రాజేంద్రప్రసాద్, మాజీ కేంద్రమంత్రి పనబాక.లక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తాళ్లపాక.రమేష్‌రెడ్డి, ముప్పాళ్ళ.విజేతరెడ్డి, అనూరాధ, కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, పాశం.సునీల్‌కుమార్, కురుగొండ్ల.రామకృష్ణ, కంభం.విజయరామిరెడ్డి, కొమ్మి.లక్ష్మయ్యనాయుడు, పోలంరెడ్డి.దినేష్‌రెడ్డి, మాలేపాటి.సుబ్బానాయుడు, మామిడాల.మధు, పనబాక.భూలక్ష్మి, కప్పిర.రేవతి, కప్పిర.శ్రీని వాసులు, మన్నెం.పెంచలనాయుడు, జడ్.శివప్రసాద్, కాకర్ల.తిరుమలనాయుడు, కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జియో-బిపి డీజిల్ ఇంధనంతో అధిక లాభాలు

**నెల్లూరు,మే21 ప్రభాతవార్త-విద్య** దేశవ్యాప్తంగా ఉన్నతమ అవుట్‌లెట్స్‌లో నూతనంగా విడుదల చేసిన జియో-బీపీ డిజిల్ ఇంధనంతో వాహ నదారులకు మరిన్ని లాభాలు కలుగనున్నాయని, జియో-బిపి సీఈఓ హరీష్ సి మెహాతా పేర్కొన్నారు. ఆదివారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశ మార్కెట్‌లో మెట్టమెదటి సారిగా ప్రాధమిక ధరలోనే అధిక పనితీరును ఇచ్చే ఇంధనాన్ని అందించటం జ రుగుతుందన్నారు. దేశంలోని డీజిల్ వినియోగదా రుల పరిమాణాలను ఉన్నత స్థాయికి తీసుకువెళుతూ తమ సేల్స్‌ను నేడు ప్రారంబించటం జరిగిందన్నా రు. ఈ అడ్వ టవైజ్డ్ డీజిల్‌ను వినియోగించటం ద్వారా ట్రక్కు యజమానులకు ఏడాదికి రూ.1.1 లక్షల వరకు ఆదాయం చేకూరు తుందని స్పష్టం చేశారు. అలాగే యాక్టివ్ టెక్నాలజీ కలిగిన ఈ డీజిల్ ని వినియోగించటం ద్వారా ట్రక్కుల్లోని యం త్ర భా గాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించబడుతుందని, తద్వారా ఆయా ట్రక్కులు మరింత శక్తివంతంగా మారుతాయన్నారు. యంత్ర భాగాలు శుభ్రపడటం ద్వారా వాహన జీవిత కాలం పెరుగుతుందని, రిపేరు, మెయింటినెన్స్ ఖర్చులు తగ్గుతాయన్నారు. వాణిజ్యవాహనాల కోసం ప్రత్యేకంగా ఈ డీజిల్‌ను తాము రెఫర్ చేయటం జరుగుతుందన్నారు. దేశంలోని వాహనాలు అనేక కఠినమైన రహదారుల గుండా ప్రయాణి స్తుంటాయని, సాధారణ డీజిల్ వాడే వాహనాల్లో యంత్రబాగాలు చమురు, మడ్డితో నిండిపోయి పికప్, జీవిత కాలం తగ్గిపోతుందని, తమ డీజిల్ వాడటం ద్వారా ఇవ్వనీ శుభ్రపడటం జరుగుతాయన్నారు. గుర్తింపు పొందిన స్వతంత్ర ప్రపంచ ఆటోమేటివ్ టెస్టింగ్ ఏజన్సీ యూకేలోని మిల్‌బ్రూక్ యూటిఏసీలో తమ ఇందనంపై అనేక కఠోరమైన ప్రయోగాలు జరిగాయని, ఇవ్వని తమ ఇంధనం ఉత్తమమైనదని గుర్తించటం జరిగిందన్నారు. వినియోగదారులు తమ డీజిల్‌ను ఆదరించాలని కోరారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి రేసులో 'గుంటుపల్లి శ్రీదేవి చౌదరి'



**కావలి, మే 21 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో మహిళా నేత గుంటుపల్లి శ్రీదేవి చౌదరి వున్నట్లు జోరుగా ప్రచారం సాగు తోంది. ఇటీవల గుంటుపల్లి దంపతులు చంద్రబా బునా యుడుని, నారా లోకేష్‌ని పలుమార్లు కలిసి టికెట్ విష యం ప్రస్తావించినట్లు బయటకు పొక్కడంతో ఉదయగిరి నియోజకవర్గ టిడపి టికెట్ రేసులో గుంటుపల్లి పోటీపడుతుందన్న ప్రచారం సాగింది.నూతన నెల్లూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఒక మహిళకు ఏదో ఒక నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో వుంచాలన్న ఆలోచనలలో టిడిపి అధిష్టానం వున్నట్లు తెలుస్తోంది. కావలి పట్టణానికి చెందిన టిడిపి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరికి ఉదయగిరి నియోజకవర్గంలో మంచిపట్టు వుంది. ఆమె అత్త గుంటుపల్లి వరలక్ష్మమ్మ కొండాపురం మండల టిడిపి జెడ్పీటీసీ అభ్యర్థిగా పనిచేశారు. శ్రీదేవి చౌదరి భర్త గుంటుపల్లి రాజ్‌కుమా ర్ చౌదరి తెలుగుదేశం పార్టీ అగ్రనేతలతో మంచి సత్సంబంధాలు వున్నాయి. ఆ యన టిడిపి లీగల్ సెల్ కావలి నియోజకవర్గ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మాజీ మంత్రి మాదాల జానకిరాంకు గుంటుపల్లి దంపతులు అత్యంత బంధువులు.నూతన నెల్లూరు జిల్లాలోని కందుకూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు పట్టణం, నెల్లూరు రూరల్ ఏడు నియోజకవర్గాలలో ఒక నియో జకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా మహిళను నిలబెట్టి ఆ కోటా క్రింద మహిళలకు సముచిత స్థానం కల్పిం చాలన్న ఆలోచనలలో కూడా టిడిపి పార్టీ వున్నట్లు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థి తులలో తెలుగుదేశం పార్టీలో రీజినల్ చైర్‌పర్సన్‌గా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు శ్రీదేవి చౌదరి పనిచేసి ఆ పదవికి వన్నెతెచ్చారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాకరంగా ఏర్పాటు చేసిన ఐఎస్‌బిలో ఆమె రెండు కోర్సు లకు ఎంపికై ఆ పార్టీ అగ్రనేతల అభినందనలు అందు కున్నారు. ప్రస్తుతం ఆమె బాపట్ల, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గాలకు టిడిపి ఆర్టీఎస్ జోన్ 3 కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ ఆ ప్రాంతాల్లో పార్టీ అభ్యున్నతికి పాటుపడుతూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. కావలి మున్సిపల్ కౌన్సిలర్‌గా రాజకీయ ఆరంగ్రేటం చేసిన గుంటుపల్లి శ్రీదేవి చౌదరి కావలి మున్సిపల్ చైర్‌పర్సన్ కోసం పోటీపడ్డారు. ఈ పదవి కోసం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గ్రంధి యానాదిశెట్టి కుమార్తె పోతుగంటి అలేఖ్య కూడా పోటీపడ్డారు. దీంతో ఈ ప్రాంతం టిడిపి అగ్రనేతలు చెరి రెండున్నర సంవత్సరం ఈ పదవిలో కొనసాగాలని తీర్మానించారు కూడా. అయితే గుంటుపల్లికి చైర్‌పర్సన్‌గా పరిపాలించే అవకాశం దక్కలేదు. ఇటువంటి పరిస్థితులలో పార్టీలో ఆమెకు పెద్దపీట వేసి టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా పట్టంకట్టారు. గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ఎంఎ, ఎంబిఎ, బిఇడి, లా కోర్సులు పూర్తి చేసి ఉన్నత విద్యా వంతురాలుగా తెలుగుదేశం పార్టీలో ప్రత్యేకతను చాటిచెప్పారు. ఉదయగిరి నియోజకవర్గానికి టిడిపి అభ్య ర్థిగా మహిళా కోటా క్రింద పోటీ చేసేందుకు అవకాశం కల్పించమని నారా చంద్రబాబునాయుడుని, నారా లోకేష్‌లను కలిసి అడిగినట్లు కూడా ఆ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి రేసులో పలువురు మాజీ ఎమ్మెల్యేలు, కొత్త నేతలు పోటీలు పడుతుండటంతో టిడిపి అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో



'పిట్ట పోరు..పిట్ట పోరు పిల్లి తీర్చిన నానుడిలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన అత్యంత ఉన్నత విద్యావంతురాలు, ఉదయగిరి నియోజకవర్గంలో రాజకీయ సం బంధాలు కల్గిన గుంటుపల్లి శ్రీదేవి చౌదరికి పోటీ చేసేందుకు అవకాశం వుంటుందన్న ప్రచారాన్ని రాజకీయ విశ్లేషకులు చేపట్టారు. ఏదిఏమైనా మహిళా కోటా కింద నూతన నెల్లూరు జిల్లాలో ఒక మహిళను టిడిపి అభ్యర్థిగా బరిలో దించుతారా లేదా అన్న చర్చ కూడా సాగుతుంది.

## 24నుండి ఇంటర్ అడ్వాన్స్‌సప్లిమెంటరీ పరీక్షలు



**నెల్లూరు,మే21 ప్రభాతవార్త-విద్య** ఈనెల 24నుండి ఇంటర్ విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నామని, ఇప ్పటికే పరీక్షల నిర్వహణకు సంభందించిన అన్నీ పూర్తిచేయటం జరిగిందని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 72 కేంద్రాలు ఎంపిక చేశామని, అన్నీ పరీక్షా కేంద్రాల్లో సిపి కెమెరాలను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో ప్రథమ సంవత్సరం జనరల్,ఒకేషనల్ విద్యార్థులు 21427మంది, ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 7791మంది మెత్తంగా 29218మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటలనుండి సాయంత్రం 5.30 గంటలవరకు పరీక్షలు జరుతాయన్నారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరుగకుండా నాలుగు సిట్టింగ్ స్క్వాడ్, నాలుగు ఫ్లైయింగ్‌స్క్వాడ్ బృందాలను ఏర్పాటుచేశామని, సమస్యాత్మక కేంద్రాలను ముందుగానే గుర్తించి అదనపు సిబ్బందిని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. దూరప్రాంత విద్యార్థులు వారి వారి పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకునేలా ప్రణాళిక సిద్దంచేసుకోవాలని, ఒక్క నిముషం ఆలస్యమైయినా పరీక్షాకేంద్రాలోనికి విద్యార్థులకు అనుమతించబోమని హెచ్చరించారు. ఫీజులు చెల్లించలేదని విద్యార్థులకు హాల్ టిక్కెట్స్ ఇవ్వని కళాశాలలను ఉపేక్షించబోమని, అలాగే విద్యార్థులకు కళాశాలలతో సంభందం లేకుండా ఆల్‌లైన్ ద్వారా వారి హాల్‌టిక్కెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. కేంద్రాలోనికి ఎటువంటి ఎల్రక్టానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. పరీక్షల నిర్వహణలో తలెత్తే సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు తమ కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటుచేయటం జరిగిందని, 0861-2320312 నెంబర్‌కు కాల్ చేసి వారి సమస్యలను తెలియజేయ్యాలని సూచించారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యశాఖ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో అన్నీ కేంద్రాల్లో మంచినీరు, ఓఆర్ఎస్,మజ్జిగ పంపిణీ కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. విద్యార్థులు అందరూ ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఈసి సభ్యులు సిహెచ్.శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్, చంటిరాజు, బాలసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## " అనన్య " డయోబెటిస్ వారి మెడికల్ క్యాంపుకు విశేషస్పందన



**బుచ్చి మే 21 ప్రభాతవార్త** బు చ్చిరెడ్డిపాళెం మండలంలోని వడ్డిపాళెం గ్రామంలోని పాఠశాలలో బుచ్చిరెడ్డి పా ళెం పురపాలక సంఘంలో గల అనన్య డయోబెటిస్ అండర్ జనరల్ క్లీనిక్ వారు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుకు మంచి స్పందన లభించింది. డాక్టర్ కామాక్షయ్య ప్రజలకు ఉచి తంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించారు .అలాగే ఇసిజి కూడా తీశారు. ఉచితంగా మందులు పంపిణి చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఆదు నిక జీవన విధానంలో మారిన ఆహారపు అలవాట్లు,శారీరక వ్యాయామం లేకపోవడం తదితర కారణాలతో ప్రజలు ఎక్కువ శాతం మంది మధుమేహా వ్యధితో బారినపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు వ్యా యామం చేయడం, మంచి పౌష్టికాహారం తీసుకోవడం వంటివి చేయాలని ఆయన సూచించారు.షుగర్ వ్యా ధి లక్షణాలను తొలి దశలోనే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో కన్సల్టేషన్ సేవలు ఉచితంగా అందిస్తామని డాక్టర్ తెలిపారు. గ్రామ ప్రజలు,వైద్యసిబ్బంది పాల్గోన్నారు.

## కాకర్ల ట్రస్టు ద్వారా ఉచిత వైద్యపరీక్షలు




**సీతారామపురం మే 21 ప్రభాతవార్త** కాకర్ల చారిటబుల్‌ట్రస్టు వ్యవస్థాపకులు ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ రూపొందించిన సంజీవిని ఆరోగ్య రథం నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.11 వరోజు సంజీవిని ఆరోగ్యరథం ఉదయగిరి నియోజకవర్గం సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామాకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులు పంపీణితో కూడా వైద్యసేవలు అందించడం జరిగినది. 170 మంది గ్రామస్తులు డాక్టర్‌ని వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించడం జరిగింది. 66 మంది కంటి చూపు సమస్యలకు పరీక్షలు చేయించుకున్నారు.వీరందరికి ఉచితంగా మందులు పంపీణి చేశారు.ఈకార ్యక్రమంలో సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి బాగ్యమ్మ,వెంకటసుబ్బయ్య,పబ్బులేటిపల్లి సర్పంచ్ ఆదెయ్య, లక్ష్మయ్య, కాకర్ల చారిటబుల్ ట్రస్టు సీతారామపురం మండల కో ఆర్డినేటర్ ముత్తూరు సుమన్ ట్రస్టు సభ్యులు తిరపతయ్య,బుజ్జి,రఘురాములు, కరుణ, గ్రామస్తులు పాల్గోన్నారు.అలాగే నియోజకెవర్గం ప్రజలకు అన్నా క్యాంటిన్ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోడపడుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేశం గర్వించదగిన మహానేత స్వర్గీయ రాజీవ్‌గాంధీ



**కావలి రూరల్, మే 21 ప్రభాతవార్త** దేశమే కాకుండా యావత్ ప్రపంచం మొత్తం గర్వించదగిన మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ అని కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చింతాల వెంకట్రావు తెలిపారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం కావలి పట్టణంలోని ఎబియం గ్రౌండ్ ఎదురుగా ట్రంకురోడ్డులో వున్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి చింతాల వెంకట్రావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చింతాల మాట్లాడారు.నవభారత ప్రధానిగా స్వర్గీయ రాజీవ్‌గాంధీ టెక్నాలజీని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అని తెలిపారు. రాజీవ్‌గాంధీ మృతి చెంది 32 సంవత్సరాలు కావస్తున్నా ఆయన చేసిన సేవలు ప్రజలకు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో వుండాలని 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. ఆయన ఆశయాల కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఆయన కన్న కలలు మనందరం సాకారం చేసి దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు పాటుపడాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్ళపల్లి సురేష్‌బాబు, పట్టణ అధ్యక్షులు అనుమాలశెట్టి వాసు, మహిళా అధ్యక్షురాలు జి.మానస, యువజన నాయకులు శ్రీనివాస్, సీనియర్ కార్యకర్త కుంతూరు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ నాయుడు సతీమణికి నివాళులర్పించిన మాలేపాటి



**కావలి రూరల్, మే 21 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు సతీమణి స్వర్గీయ డాక్టర్ గురుదేవమ్మ వర్ధంతి సందర్భంగా డాక్టర్ గుండెమడుగుల దేవదానం హాస్పటల్ నందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.గతంలో డాక్టర్ గురుదేవమ్మ చేసిన సేవలను, ఇప్పుడు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు చేస్తున్న సేవలను మాలేపాటి కొనియాడా రు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నాయకులు పోతుగంటి శ్రీకాంత్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరంజన్‌బాబురెడ్డి పరామర్శ



**కోవూరు, మే 21ప్రభాతవార్త :** కోవూరులోని గమళ్లపాలెంకు చెందిన వైసీపీ కార్యకర్త ఎం. రాజేష్ తండ్రి వెంకటేశ్వర్లు ఆదివారం మృతిచెందారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివాలయం చైర్మన్ బి. సురేష్, ట్రస్టు బోర్డు సభ్యులు మోహన్, మండల సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, బి. నాగరాజు, శివ, వంశీ, సుకుమార్, హరి, చెన్నకృష్ణ, హర్షవర్ధన్‌లు ఉన్నారు.

– రాధన్న పరామర్శ స్థానిక గమళ్లపాలెంకు చెందిన వైసీపీ కార్యకర్త రాజేష్ తండ్రి వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని ఆదివారం కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వంశీ, శివ, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు




కోవూరు, మే 21ప్రభాతవార్త : ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండలో తిరిగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోకుండా గ్రంథాలయ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు పలు విషయాలపై పరీక్షలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రంథాలయంలో మహనీయుల చరిత్రలతో పాటు విజ్ఞానాన్ని కలిగించే అనేక పుస్తకాలు ఉన్నాయని, వాటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు పి. రంగారెడ్డి, కిషోర్, తదితరులు ఉన్నారు.

## నేడు వలంటీర్లకు సేవాపురస్కారాలు



**కోవూరు, మే 21ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సంఘమిత్ర కార్యాలయంలో సోమవారం కోవూరు మండలంలోని వలంటీర్లకు సేవా పురస్కార కార్యక్రమాలను కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా చేపట్టడం జరుగుతుందని మండల వైసీపీ కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తప్పనిసరిగా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## రాధన్న పరామర్శ



కోవూరు, మే 21ప్రభాతవార్త : కోవూరులోని గమళ్లపాలెంకు చెందిన వైసీపీ కార్యకర్త ఎం. రాజేష్ తండ్రి వెంకటేశ్వర్లు ఆదివారం మృతిచెందారు. ఈ మేరకు కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పూలమాల వేసి .మృతదేహానికి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివాలయం చైర్మన్ బి. సురేష్, ట్రస్టు బోర్డు సభ్యులు మోహన్, , బి. నాగరాజు, వంశీ, శివ, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు. .

## నాడు-నేడు పనులు పరిశీంచిన ఎండిఒ,ఎంఇఒ




**ఉదయగిరి మే 21 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిపిఎస్ స్కూల్ నందు నాడు-నేడు పేస్ -2 లో భాగంగా నిర్మాణంలో ఉన్న హ్యాండ్ వాసింగ్ పాయింట్స్‌ను తరగతి గదులలో పైల్స్‌ను నూతన ఎంట్రన్స్ గేటు పనులను ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ ,ఎంఇఒ షేక్ మస్తాన్ వలి సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నాడునేడు పనులలో నాణ్యతతో కూడిన వస్తువులను వాడుతుత్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.నాడు-నేడు పేస్-2 లోభాగంగా పనులు జరుగుతున్న అన్ని పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు కమీటి సభ్యులు బాధ్యతగా చొరవ తీసుకొని అన్ని రకాల పనులను జూన్ 5 లోపు పూర్తి చేయలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్‌డి హుసేన్,రామకృష్ణారెడ్డి,నాడు-నేడు కమీటి సభ్యులు పాల్గోనా న్నరు.

## మాజీ కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజుని కలిసిన ఉప్పుటూరి



**కావలి రూరల్, మే 21 ప్రభాతవార్త** విజయనగరంలో మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతి రాజును ఆయన బంగ్లాలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి ఆదివారం కలిశారు. ఆయనతో పాటు విజయనగరం జిల్లా టిడిపి నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు గండ్రేటి సత్యనారాయణ, గజపతినగరం నియోజకవర్గం సాధికారిక కమిటీ సభ్యులు, జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నాల అప్పన్న, చీపురుపల్లి నియోజకవర్గం నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు గండ్రేటి బాలాజీలు అశోక్‌గజపతిరాజును కలిసిన వారిలో వున్నారు.

## గుడ్లూ రు మండలంలో తిరుమల స్వీట్స్ షాపును ప్రారంభించిన ఇంటూరి



**గుడ్లూరు,మే21,ప్రభాతవార్త** మండల కేంద్రమైన గుడ్లూరులో తిరుమలరావు ఆహ్వానం మేరకు నూతన తిరుమలస్వీట్స్ షాపును ఆదివారం కందుకూ రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. మండలపార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,రావూరి వేణు,ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ,మేకపోతుల రాఘవులు,చుండి నరసింగరావు,చెన్నారెడ్డి మహేష్,మన్నం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తలూరులో అగ్నిప్రమాదం

చేజర్ల, మే21ప్రభాతవార్త: చేజర్ల మండలం చిత్తలూరులోని పొలాల్లో ని కంచే తగులబడింది. ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు బీడి తాగి నిప్పు వేయడం వలనో మరే కారణంచేతనో పొలాల్లో నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో గ్రామస్తులు పొదలకూరులోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు . సిబ్బంది వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఆస్తినష్టం ఏమేర సంభవించింది తెలియరాలేదు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో కావలి మాలేపాటి, టిడిపి నేతలు



కావలి, మే 21 ప్రభాతవార్త విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ఆదివారం నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులోని పరమేశ్వరి మహేశ్వరి కళ్యాణమండపంలో జరిగాయి. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో కావలి నుంచి నెల్లూరుకు వెళ్లి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో ఎక్కువ మంది టిడిపి నేతలతో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా వుందన్నారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించిన నాడే ఎన్టీఆర్‌కు మనం ఇచ్చే నివాళి అన్నారు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు, తర్వాత ప్రజల్లో ఎన్టీఆర్ నింపిన చైతన్యం మరువలేనిదన్నారు.

## వేసవి శిక్షణా తరగతులు




ఉలవపాడు,మే21,ప్రభాతవార్త వేసవి శిక్షణా తరగతుల నేపథ్యంలో ఉలవపాడుశాఖ గ్రంథాలయంలో ఆదివారం 44మంది విద్యార్థులు పాల్గొన్నారు.ముందుగా వీరితో పుస్తక పఠనం చేయించారు.అనంతరం రోజువారీ జరిగే వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొత్తం 150బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా గంథ్రాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కాసు ఆదిలక్ష్మీ,సామాజిక ఆరోగ్య కేంద్రం పిల్లల వైద్య నిపుణులు మద్దెల సతీష్ విచ్చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జిల్లాలో గంథ్రాలయ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం వలన ఎక్కువ మంది విద్యార్థులు గంథ్రాలయాలకు వస్తున్నారని,చదువుతో పాటు మీలో దాడి ఉన్న సృజనాత్మకశక్తి వెలికి తీసేందుకు ఈ తరగతులు బాగా ఉపయోగపడతాయని,మీ గ్రామంలో ఎక్కువ మంది పిల్లలు గ్రంథాలయానికి వస్తున్నారని అలాగే ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం కలిగి ఉండాలని మీకు 50రూపాయలకే సభ్యత్వం ఇస్తారని గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం డాక్టర్ సతీష్ మాట్లాడుతూ సహజంగా పిల్లల వైద్యులు కనుక వారిని ఉత్తేజ పరుస్తూ వారికి చదువు ప్రాధాన్యత,చదువుతో సమాజంలో ఎలాంటి విలువలతో బ్రతకగలమో,గ్రంథాలయాన్ని ఉపయోగించుకుంటే ఎలాంటి ప్రయోజనాల గురించి విద్యార్థులకు చక్కటి సందేశాన్ని అందించారు.ఈ ఆదివారం గ్రంథాలయంలో మీతాపాటు గడపటం ఆనందంగా ఉందని చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని రేపు చెస్,క్యారమ్స్‌కు సంబంధించిన ఆట వస్తువులు అందిస్తానని అన్నారు.గ్రంథాలయానికి హాజరైన 50మంది విద్యార్థులకు చల్లటి లస్సీ,బిస్కెట్లు ఇచ్చి వారిని ఆనంద పరచారు.గ్రంధపాలకుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ బహుమతులు అందించిన దాత శ్రీమతి సుచరిత రెడ్డిపిలిచిన వెంటనే విచ్చేసి పిల్లలకు మంచి సందేశాలే కాక స్నాక్స్ ఇచ్చి ఆటవస్తువులు సమకూరుస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నేడు వాలంటీర్లకు వందన కార్యక్రమం

**బిట్రగుంట, మే 21 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 22వ తేదిన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిచే పలు గ్రామాల సచివాలయాల పరిధిలో వాలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు తెలిపారు. ఈ కార్యక్రమానంతరం మండల సర్వసభ్య సమావేశంలో కూడా ఆయన పాల్గొనున్నారని కావున ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు



**వింజమూరు,మే21ప్రభాతవార్త:** దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సంద ర్భంగా వింజమూరులో జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్య దర్శి మద్దూరు రాజగోపాల్‌రెడ్డి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ వ్య వస్థ, ఆరోగ్యశ్రీ, విజ్ఞాన సంపదను పెంపొందిం చిన మహావ్యక్తి అని కొనియాడారు. రాజీవ్‌గాంధీ దేశంకోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిగాకొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయసాధనకు కృషి చేసిననాడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.

## ఆర్యవైశ్యుల ఆత్మీయ సదస్సుకు తరలివెళ్లిన కావలి వైశ్య నేతలు



కావలి, మే 21 ప్రభాతవార్త శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నెలూ ్లరులోని అత్యుత సుబ్రమణ్యం కళ్యాణమండపంలో జరిగింది. కావలి ఆర్యవైశ్య రాష్ట్ర నేత తటవర్తి వాసు ఆధ్వర్యంలో కావలి నుండి ఆదివారం అధిక సంఖ్యలో వైశ్య నేతలు తరలివెళ్లారు. ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గవరపు శ్రీనివాసులు(అన్నపూర్ణ శ్రీను), ప్రముఖ న్యాయవాది పువ్వాడి ప్రసాద్, చవల రామకృష్ణ, కర్నాటి వెంకట సుబ్బారావు, కటకం రాము, కోట రమేష్, చవలమురళి, చవల రమేష్, వెంకటేశ్వర్లు, శేఖర్, నాగసూరి సురేష్, పాదర్తి నరసింహం,బ్రహ్మయ్య, తదితరులుతరలివెళ్లారు. వీరు కాకుండా పట్టణంలోని పలు రంగాలకు చెందిన ఆర్యవైశ్య నేతలు తరలివెళ్లి ఆత్మీయ సమావేశంలో పాల్గొని మద్దతు ఇచ్చారు.

## కానగల రమణయ్యకు ఉత్తమ సేవా రత్న అవార్డు



అనంతసాగరం,మే21ప్రభాతవార్త: అనంతసాగరం మండలం పాతాళపల్లి గ్రామానికి చెందిన ఆగ్నేష్ మల్టీ పర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు , హ్యూమన్‌రైట్స్ అఫెన్సు కంట్రోల్ కమిటీ నెల్లూరుజిల్లా చైర్మెన్ కానగల వెంకటరమణయ్య "ఆపద్భాంధవ" ఉత్తమ సేవారత్న పురస్కారం అవార్డును ఆదివారం అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణంలోని ఎవిఎస్ కళ్యాణమండపంలో అపద్భాంధవ సేవావ ట్రస్ట్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా దామా మధుసూధన్‌రావ్ అందజేశారన్నారు. తమ సంస్థ ద్వారా పేదలకు ఉచితంగా టైలరింగ్ నేర్పించడం, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం, వృద్ధులకు, వికలాంగులకు చేయూతనివ్వడం, తల్లిదండ్రి లేని పిల్లలకు ఆర్థికసాయం చేయడం, మహిళలకు ఉపాది అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకుగాను ఉత్తమ సేవా రత్న అవార్డును అందించనందుకు ఆపద్భాంధవ సేవా సంస్థకు ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ శీనానాయక్, మున్సిపల్‌కమీషనర్ శ్రీనివాసులు, తహసిల్దార్ మాధవరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ చైర్మెన్ ధాకారపు రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.